# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | శుక్రవారం 28, ఆగస్టు 2026 | పేజీలు: 4 | వెల: రూ.1




## నేపాల్ వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతు

- ఇప్పటివరకు 21 మంది భారతీయుల రక్షణ
- గల్లంతైన వారంతా తమిళనాడుకు చెందినవారేనని వెల్లడి
- నేపాల్ అధికారులతో సంప్రదింపులు కొనసాగిస్తున్న భారత్
- బాధితుల వివరాలపై అధికారుల నుంచి సమాచారం సేకరణ

2



## మీరాలం ట్యాంక్‌కు పర్యాటక కళ..
# సీఎం ఆకస్మిక తనిఖీ

- మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పర్యాటకులను ఆకట్టుకునేలా అత్యుత్తమ డిజైన్లకు సూచన
- ఫోటో ప్రదర్శన ద్వారా ప్రణాళికలను వివరించిన అధికారులు
- నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం
- ఓపెన్‌టాప్ జీపులో ట్యాంక్ చుట్టూ పనుల పరిశీలన
- భారీ క్రేన్‌పైకి వెళ్లి సస్పెన్షన్ బ్రిడ్జి పనుల పరిశీలన
- చెరువులోకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- మూసీలోకి వరద నీరు వెళ్లేలా నాలా విస్తరణకు సూచన
- వాటర్ స్పోర్ట్స్ కు అనువుగా ట్యాంక్ అభివృద్ధికి ఆదేశం
- విమానాశ్రయానికి సమీపంలో ఉన్నందున పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచన

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

హైదరాబాద్‌లోని మీరాలం ట్యాంక్‌ను ప్రముఖ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ట్యాంక్ పరిసరాల్లో జరుగుతున్న పనులను ఒక్కొక్కటిగా పరిశీలించిన సీఎం.. ప్రణాళికలపై అధికారులతో చర్చించారు.
మీరాలం ట్యాంక్‌ను అత్యుత్తమ డిజైన్లతో పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేయాలని రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను అధికారులు ఏర్పాటు చేసి మిగతా 2లో..

# హరీశ్‌రావు అరెస్ట్..

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

హనుమకొండ నగరంలోని కలెక్టరేట్ వద్ద టీఎన్జీవోలు నిర్వహించిన ధర్నాలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.
హరీశ్‌రావును పోలీసులు అరెస్ట్ చేయడంతో ధర్నా శిబిరం వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆయనను అదుపులోకి తీసుకోవడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య స్వల్ప తోపులాట మిగతా 2లో..

- హనుమకొండ కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత
- టీఎన్జీవోల ధర్నాకు హరీశ్‌రావు మద్దతు
- ధర్నా శిబిరం వద్దకు మాజీమంత్రి హరీశ్‌రావు
- ఆయన్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పోలీసు వాహనంలో హరీశ్‌రావును తరలింపు
- అరెస్ట్‌పై బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం
- పోలీసులతో పార్టీ కార్యకర్తల స్వల్ప తోపులాట
- కలెక్టరేట్ వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి
- ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- పలువురు బీఆర్ఎస్ నేతల హాజరు
- హరీశ్‌రావు అరెస్ట్‌తో ఉద్రిక్తంగా మారిన ప్రాంతం





## కార్యకర్తలే కాంగ్రెస్‌కు వెన్నెముక

- పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి
- నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకోవాలి
- కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత
- అంతర్గత, వ్యక్తిగత విభేదాలకు తావివ్వొద్దు
- పార్టీకి నష్టం చేసే వారిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలి
- క్రమశిక్షణ ఉల్లంఘనలను సహించేది లేదు

2

## విద్యార్థులపై లాఠీఛార్జ్.. కాంగ్రెస్‌ది నిర్బంధ పాలన


- పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనలకు బీజేపీ సంపూర్ణ మద్దతు
- బీజేపీ నేతల హౌస్ అరెస్టులపై కిషన్ రెడ్డి ఫైర్
- జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్
- విద్యార్థుల హక్కుల కోసం పోరాడతామన్న కేంద్రమంత్రి



2

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో
# ఏసీబీ సోదాలు

- భూపాలపల్లి గనుల శాఖ ఏడీ జయరాజు ఇళ్లలో తనిఖీలు
- హైదరాబాద్, వరంగల్ ఏసీబీ అధికారుల ఆధ్వర్యంలో సోదాలు
- సూర్యాపేట, తాండూరు సహా 12 ప్రాంతాల్లో తనిఖీలు
- బోడుప్పల్‌లోని జయరాజు నివాసంలో పత్రాల పరిశీలన
- ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లపై అధికారుల ఆరా
- బ్యాంకు లావాదేవీల వివరాలనూ పరిశీలిస్తున్న అధికారులు
- రెండు అంతస్తుల భవనం, రెండు కార్ల గుర్తింపు
- రూ.1.50 లక్షల నగదు, రెండు ద్విచక్రవాహనాలు గుర్తింపు
- జనగామ జిల్లాలో ఐదు ఎకరాల వ్యవసాయ భూమి గుర్తింపు
- ఎఫ్‌డీలు, పోస్టల్ డిపాజిట్లపై కొనసాగుతున్న పరిశీలన



**జయశంకర్ భూపాలపల్లి, (ప్రజాస్వరం):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భగనుల శాఖ ఏడీ జయరాజు నివాసాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. హైదరాబాద్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ మిగతా 2లో..

# క్రీడలతో యువశక్తికి మరింత ఊతం

- జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రధాని శుభాకాంక్షలు
- ఖేలో ఇండియా సంవాద్‌లో యువ అథ్లెట్లతో మోదీ సంభాషణ
- క్రీడలు మెడల్స్ కోసమే కాదని ప్రధాని వ్యాఖ్య
- యువతలో చైతన్యం పెంచే సాధనాలుగా క్రీడలు
- దేశాభివృద్ధికి యువశక్తితో పాటు క్రీడాసక్తి అవసరం
- ఒలింపిక్స్‌లో భారత్ ప్రాతినిధ్యంపై ప్రధాని అసంతృప్తి
- దేశంలో క్రీడా ప్రతిభకు కొదవ లేదని వెల్లడి
- 5 నుంచి 15 ఏళ్లలోపు ప్రతిభను గుర్తించాలని సూచన



**న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నిర్వహించిన 'ఖేలో ఇండియా సంవాద్' కార్యక్రమంలో ఆయన మిగతా 2లో..



# ఓయూకు ఇచ్చిన హామీ ఏమైంది?

- రూ.వెయ్యి కోట్లు ఇస్తామని ఒక్క రూపాయి ఇవ్వలేదు
- సీఎం హామీ ఇచ్చి ఏడాది గడిచినా నిధులు మంజూరు కాలేదు
- ఓయూ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రామచందర్‌రావు నిలదీశారు
- టీచర్ల జీతాలకు కూడా డబ్బులు లేవని సీఎం అన్నారని విమర్శ
- గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే కాంగ్రెస్ అనుసరిస్తోందని ఆరోపణ
- పాలిటెక్నిక్ విద్యార్థులను బీటెక్‌కు వెళ్లకుండా అడ్డుకోవడం సరికాదని వ్యాఖ్య
- నిర్ణయం సరైనదైతే మళ్లీ కమిటీ ఎందుకు వేశారని ప్రశ్న
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.15 వేల కోట్లకు చేరాయని వెల్లడి
- యంగ్ ఇండియా స్కూళ్లపై ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని విమర్శ
- పాలిటెక్నిక్ కాలేజీల భూములపై ప్రభుత్వం కన్నేసిందని ఆరోపణ
- విద్యార్థుల ఉద్యమానికి నైతిక మద్దతు ఇస్తామని స్పష్టీకరణ

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఉస్మానియా యూనివర్సిటీకి రూ.వెయ్యి కోట్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి ఏడాది గడిచినా.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. హైదరాబాద్ తార్నాకలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఓయూకు నిధులు ప్రకటించి ఏడాది పూర్తయినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. టీచర్లకు జీతాలు ఇచ్చేందుకు డబ్బులు లేవని స్వయంగా సీఎం చెప్పారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వెళ్తోందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని తాము మొదటి నుంచీ చెబుతున్నామని రామచందర్‌రావు అన్నారు. పాలిటెక్నిక్ కోర్సు కూడా స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగమేనని చెప్పారు. పాలిటెక్నిక్ విద్యార్థులు బీటెక్‌లోకి వెళ్లకుండా మిగతా 2లో..

### కేసీఆర్‌కు
# వెన్నుపోటు కుట్ర

- హరీశ్‌పై కవిత సంచలన ఆరోపణలు
- బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే యత్నం
- హరీశ్ టార్గెట్‌గా కవిత విమర్శలు
- ఎన్టీఆర్ ప్రస్తావనపై ఘాటు వ్యాఖ్యలు
- బీజేపీతో మిలాఖత్ ఉందంటూ ఆరోపణలు
- హరీశ్‌కు బీజేపీ మద్దతు ఉందని వ్యాఖ్యలు
- ఆధారాలు ఉన్నాయన్న కవిత

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

సంచలన ఆరోపణలు చేశారు. గురువారం బంజారాహిల్స్‌లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఇటీవలే మెదక్ ఎమ్మెల్యేలతో హరీశ్ రావు మీటింగ్ పెట్టారని ఈ మీటింగ్‌లో కేసీఆర్ ఎన్టీఆర్‌లా పెద్ద మనిషి. కానీ ఆయన కొడుకు వారసత్వం ఇవ్వడం సరికాదని హరీశ్ రావు అన్నట్లు ఆ మీటింగ్‌లో ఉన్న ఒక ఎమ్మెల్యేనే నాకు ఈ విషయం చెప్పారని కవిత ఆరోపించారు. ఎన్టీఆర్ పేరు తీసుకున్నారంటే గుంటనక్క వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమైందని హరీశ్ రావును ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా తన హస్తగతం చేసుకొని ఆ తర్వాత బీజేపీ సపోర్ట్ తీసుకోవాలని కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. బీజేపీతో హరీశ్ రావు మిలాఖత్ ఉందని చెప్పటానికి నా దగ్గర మిగతా 2లో..



# టిబెట్ వరదల్లో ఈశా యాత్రికులు గల్లంతు

- గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్ వద్ద వరద బీభత్సం
- ఈశా ఫౌండేషన్‌కు చెందిన 80 మంది యాత్రికులు గల్లంతు
- యాత్రికుల ఆచూకీ కోసం కొనసాగుతున్న ప్రయత్నాలు
- గురువారం టిబెట్‌కు వెళ్లాలనుకున్నా కుదరలేదన్న సద్గురు
- గల్లంతైన వారి వివరాలు అధికారికంగా తెలియలేదని వెల్లడి
- ఉదయం 9.05కు గ్రూప్ లీడర్ నుంచి సందేశం
- 9.14 గంటలకు ఇమిగ్రేషన్ సెంటర్‌ను ముంచెత్తిన వరద
- రెండు దశాబ్దాలుగా ప్రవీణ్‌తో ఈశాకు అనుబంధం
- భారత్, చైనా అనుమతుల కోసం ప్రయత్నిస్తున్న సద్గురు
- టిబెట్ వరదలపై తీవ్ర భావోద్వేగానికి గురైన సద్గురు



**టిబెట్, (ప్రజాస్వరం):**

టిబెట్‌లోని గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్ వద్ద సంభవించిన ఆకస్మిక వరదల్లో ఈశా ఫౌండేషన్‌కు చెందిన 80 మంది యాత్రికులు గల్లంతైనట్లు మిగతా 2లో..

# కొండా సురేఖ, చిన్నారెడ్డిపై యాక్షన్‌కు బ్రేక్!

- చిన్నారెడ్డిపై చర్యలకు బ్రేకులు పడ్డాయా?..
- తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో సరికొత్త సందేహాలు..
- ఇద్దరి మీద కఠిన చర్యలకు క్రమశిక్షణ సంఘం సిఫారసు..
- ప్రస్తుతం అమెరికా పర్యటనలో కేసీ వేణుగోపాల్..
- సెప్టెంబర్ రెండున ఢిల్లీ తిరిగి రాబోతున్న కేసీ..
- కొండా మురళి రాయబారం నడిపినా నో చెప్పిన భట్టి..
- సెప్టెంబర్ 2 తర్వాతే ఢిల్లీలో ఫైల్ ఓపెన్..



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

పాజిటివో, నెగెటివో... పార్టీలో కొండా సురేఖ ఎపిసోడ్‌కి ఎండ్ కార్డ్ పడేది ఎప్పుడు..? చిన్నారెడ్డిపై చర్యలకు బ్రేకులు పడ్డాయా..! వాళ్ళిద్దరి విషయంలో అధిష్టానం నిర్ణయం ఏంటా అని ఎదురు చూస్తున్న వాళ్ళ కుటెన్షన్ తప్పదా..? ప్రస్తుతం ఇలాంటి చాలా ప్రశ్నలకు సమాధానాలు వెదుకుతున్నాయి తెలంగాణ కాంగ్రెస్ వర్గాలు. మంత్రి పదవి నుండి కొండా సురేఖను, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తప్పించాలంటూ క్రమశిక్షణా సంఘం సిఫారసు చేసింది. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కూడా...నివేదికను ఎఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కి పంపించారు. ఐతే... స్టేట్ నుంచి సిఫారసులు వెళ్లాయిగానీ... పదవుల నుండి తప్పించాలంటే అధిష్టానమే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. సరిగ్గా అక్కడే ఎపిసోడ్‌లో బ్రేక్ వచ్చిందట.
పార్టీ అంతర్గత వ్యవహారాలు చూసే నేత kc వేణుగోపాల్ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. అమెరికా పర్యటన ముగించుకుని సెప్టెంబర్ 2న ఆయన ఢిల్లీ తిరిగి వస్తారు. ఆ తర్వాతనే కొండా, చిన్నారెడ్డికి సంబంధించిన ఫైల్ అధిష్టానం దగ్గర ఓపెన్ అవుతుందని చెబుతున్నారు. అప్పటి వరకు విరామం అలాగే కొనసాగుతుందట. మంత్రి కొండా సురేఖ తరుపున ఆమె భర్త మురళి ఇప్పటికే రాయబారం నడిపిస్తున్నట్టు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వివరణ ఇచ్చుకున్నా... ఆయన అందుకు సుముఖంగా లేరని చెప్పుకుంటున్నారు. క్రమ శిక్షణ కమిటీ తీసుకునే నిర్ణయమే ఫైనల్ అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన మిగతా 2లో..

## నేపాల్ వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతు

- **విదేశాంగశాఖ ప్రకటన**
- **ఇప్పటివరకు 21 మంది భారతీయుల రక్షణ**
- **గల్లంతైన వారంతా తమిళనాడుకు చెందినవారేనని వెల్లడి**
- **నేపాల్ అధికారులతో సంప్రదింపులు కొనసాగిస్తున్న భారత్**
- **బాధితుల వివరాలపై అధికారుల నుంచి సమాచారం సేకరణ**
- **టిబెట్‌లోనూ భారతీయులు చిక్కుకున్నట్లు సమాచారం**
- **సాయం కోసం 200 మంది భారతీయుల విజ్ఞప్తి**
- **విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ వెల్లడి**
- **కైలాశ్ మానస సరోవర్ యాత్రికులపై ఆందోళన**
- **కొనసాగుతున్న సహాయక, రక్షణ చర్యలు**

**నేపాల్, (ప్రజాస్వరం):**

నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు భారత విదేశాంగశాఖ తెలిపింది. ఇప్పటివరకు 21 మందిని అక్కడి అధికారులు రక్షించినట్లు వెల్లడించింది. గల్లంతైన వారంతా తమిళనాడుకు చెందినవారేనని పేర్కొంది. ఈ వ్యవహారంపై నేపాల్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు విదేశాంగశాఖ తెలిపింది. వరదల ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న భారతీయుల ఆచూకీ కోసం స్థానిక అధికారులతో కలిసి చర్యలు కొనసాగిస్తున్నట్లు పేర్కొంది.

మరోవైపు టిబెట్‌లో సుమారు 200 మంది భారతీయులు సాయం కోసం విజ్ఞప్తి చేసినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ మీడియా సమావేశంలో తెలిపారు.

అయితే, వరదల అనంతరం గల్లంతైన భారతీయుల సంఖ్యపై వివిధ అధికారిక, మీడియా నివేదికల్లో వేర్వేరు గణాంకాలు వెలువడుతున్నాయి. తాజా రాయిటర్స్ నివేదికలో నేపాల్‌లో గల్లంతైన వారిలో 177 మంది భారతీయులు ఉన్నట్లు పేర్కొంది. రక్షణ చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో గల్లంతైన వారి సంఖ్య, రక్షించబడిన వారి వివరాల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది.

## కార్యకర్తలే కాంగ్రెస్‌కు వెన్నెముక

- **పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి**
- **నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకోవాలి**
- **కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత**
- **అంతర్గత, వ్యక్తిగత విభేదాలకు తావివ్వొద్దు**
- **పార్టీకి నష్టం చేసే వారిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలి**
- **క్రమశిక్షణ ఉల్లంఘనలను సహించేది లేదు**
- **'ఇంటి దొంగల' విషయంలో అప్రమత్తంగా ఉండాలి**
- **కార్యకర్తల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి**
- **అభిప్రాయ భేదాలను పార్టీ వేదికపైనే పరిష్కరించాలి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక సూచనలు చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత ఇస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీలో అంతర్గత విభేదాలు, వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా నాయకులు సమన్వయంతో వ్యవహరించాలని మంత్రి సూచించినట్లు సమాచారం. పార్టీకి నష్టం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే అలాంటి విషయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే చర్యలను సహించేది లేదని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. పార్టీలో ఉంటూ పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేసే "ఇంటి దొంగల" విషయంలో నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని మంత్రి పేర్కొన్నట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు ఎదురయ్యే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నాయకులు చొరవ చూపాలని సూచించారు. నాయకుల మధ్య ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే వాటిని బహిరంగంగా చర్చించకుండా పార్టీ వేదికపై పరిష్కరించుకోవాలని, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది.

**గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి**

కూసుమంచి మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ప్రతి గ్రామంలో పార్టీకి బలమైన కార్యకర్తల బృందాన్ని ఏర్పాటు చేసుకుని, ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్న ప్రజలకు వాటి వివరాలను వివరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నాయకులు సహకరించాలని అన్నారు.

**కార్యకర్తలకు అండగా నిలవాలి**

పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలకు నాయకత్వం అండగా నిలవాలని మంత్రి సూచించారు. గ్రామస్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో కూసుమంచి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు సమష్టిగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. వ్యక్తిగత ప్రయోజనాలు, పదవుల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాలు, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి, పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు.

**విభేదాలకు స్వస్తి.. ఐక్యతే లక్ష్యం**

మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేస్తేనే పార్టీ మరింత బలపడుతుందని మంత్రి పేర్కొన్నట్లు సమాచారం. చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి పార్టీ కోసం అందరూ ఒకే తాటిపైకి రావాలని సూచించారు. పార్టీని బలహీనపరిచే ప్రయత్నాలకు అవకాశం ఇవ్వకుండా నాయకులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. "పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేయాలి. ప్రజల్లో పార్టీకి మరింత విశ్వసనీయత పెంచేలా సమన్వయంతో ముందుకు సాగాలి" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచించినట్లు సమాచారం.

## కొండా సురేఖ, చిన్నారెడ్డిపై యాక్షన్‌కు బ్రేక్!




**మొదటిపేజీ తరువాయి**

తర్వాత.... తాను జోక్యం చేసుకోవడానికి డిప్యూటీ సీఎం సిద్ధంగా లేరని తెలుస్తోంది. ఇలాంటివి మళ్లీ మళ్ళీ రాకుండా... మొత్తంగా ఫుల్‌స్టాప్ పెట్టాలని అధిష్టానం భావిస్తోందట. అందుకే యాక్షన్ తీసుకోవాల్సిందేనన్న వత్తిడి కూడా మరోవైపు పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో... ఏ నిర్ణయం తీసుకోవాలన్నా... సెప్టెంబర్ 2 వరకు వేచి చూడాల్సిందేనన్నది ఏఐసీసీ వర్గాల మాట.

# క్రీడలతో యువశక్తికి మరింత ఊతం

**మొదటిపేజీ తరువాయి**

వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్లతో సంభాషించిన అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు.

క్రీడలు కేవలం పతకాలు సాధించేందుకు మాత్రమే ఉద్దేశించినవి కాదని మోదీ అన్నారు. యువతలోని శక్తి, చైతన్యాన్ని వెలికితీసే సాధనాలుగా క్రీడలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగేందుకు యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో అవసరమని చెప్పారు.

**ప్రతిభకు కొదవ లేదు**

ఒలింపిక్స్‌లో భారత్‌కు తగిన స్థాయిలో ప్రాతినిధ్యం లభించడం లేదని మోదీ విచారం వ్యక్తం చేశారు. దేశంలో క్రీడలపై మరింత ఆసక్తి పెరగాల్సిన అవసరం ఉందన్నారు. 2012 ఒలింపిక్స్‌లో భారత్ కేవలం 12 క్రీడాంశాల్లోనే పతకాలు సాధించిందని పేర్కొన్నారు. సర్ఫింగ్ వంటి విభిన్న క్రీడాంశాల్లో భారత క్రీడాకారులు ఎందుకు పెద్దగా పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు ఎలాంటి కొరత లేదని, మారుమూల ప్రాంతాల్లోనూ ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని చెప్పారు. అలాంటి 'మట్టిలో మాణిక్యాలను' గుర్తించి వెలుగులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

**చిన్న వయసులోనే గుర్తించాలి**

ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వయసులో ఉన్న పిల్లల్లో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని ప్రధాని సూచించారు. చిన్న వయసులోనే సరైన శిక్షణ, ప్రోత్సాహం అందితే భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పతకాలు సాధించాలన్న ఆకాంక్షను మోదీ వ్యక్తం చేశారు. ఇందుకోసం క్రీడాకారులు, అథ్లెట్లకు ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.

**తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్**

డిసెంబర్‌లో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీల ద్వారా రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునే అవకాశం లభించనుంది. దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్లకు మెరుగైన వేదికలు కల్పించడంలో ఖేలో ఇండియా కార్యక్రమాలు కీలకంగా మారుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

## విద్యార్థులపై లాఠీఛార్జ్.. కాంగ్రెస్‌ది నిర్బంధ పాలన

- **పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనలకు బీజేపీ సంపూర్ణ మద్దతు**
- **బీజేపీ నేతల హౌస్ అరెస్టులపై కిషన్ రెడ్డి ఫైర్**
- **జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్**
- **విద్యార్థుల హక్కుల కోసం పోరాడతామన్న కేంద్రమంత్రి**

**నేపాల్, (ప్రజాస్వరం):**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నడుపుతున్నది ప్రజా పాలన కాదు, పోలీసుల నిర్బంధ పాలన అని స్పష్టమవుతోంది. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే వివాదాస్పద జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్, మాసాబ్‌ట్యాంక్, రామంతపూర్ నుంచి మొదలుకొని వనపర్తి, పరకాల దాకా విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా రోడ్డెక్కితే.. వారిపై లాఠీఛార్జీలు చేయించడం, అరెస్టులు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల న్యాయమైన ఆందోళనకు మద్దతు తెలపడానికి వెళ్తున్న మా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారితో పాటు పార్టీ ముఖ్య నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయించడం కాంగ్రెస్ పిరికితనానికి నిదర్శనం. చేతిలో రాజ్యాంగ పుస్తకం పట్టుకుని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పాలిత తెలంగాణలో విద్యార్థుల హక్కులను కాలరాస్తుంటే ఎందుకు కనిపించడం లేదు?

పాలిటెక్నిక్ సాంకేతిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, విద్యార్థులకు ఉన్నత విద్య (ఈసెట్) అవకాశాలను దూరం చేసే కుట్రలను రేవంత్ రెడ్డి సర్కార్ తక్షణమే విరమించుకోవాలి. కంటితుడుపు కమిటీలతో కాలయాపన చేయకుండా వివాదాస్పద జీవో 97ను వెంటనే బేషరతుగా రద్దు చేయాలి. తెలంగాణ విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం భారతీయ జనతా పార్టీ అండగా నిలబడి చివరిదాకా రాజీలేని పోరాటం చేస్తుంది.

## మీరాలం ట్యాంక్‌కు పర్యాటక కళ.. సీఎం ఆకస్మిక తనిఖీ

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యమంత్రికి వివరించారు. ప్రణాళికలను పూర్తిగా పరిశీలించిన అనంతరం పలు సూచనలు చేశారు.

**గడువులోగా పనులు పూర్తి చేయాలి**

అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ట్యాంక్ చుట్టూ జరుగుతున్న అభివృద్ధి పనులను ఓపెన్‌టాప్ జీపులో ప్రయాణిస్తూ ఆయన పరిశీలించారు. మీరాలం చెరువుపై నిర్మిస్తున్న సస్పెన్షన్ బ్రిడ్జి పనులను కూడా సీఎం పరిశీలించారు. భారీ క్రేన్ సహాయంతో పైకి వెళ్లి వంతెన నిర్మాణం జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతి, డిజైన్, ఇతర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**మురుగునీరు చేరకుండా చర్యలు**

మీరాలం ట్యాంక్‌లోకి మురుగునీరు చేరకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. చెరువు నీటి నాణ్యతను కాపాడేందుకు అవసరమైన శాశ్వత ఏర్పాట్లు చేయాలని సూచించారు.

అదేవిధంగా చెరువు నుంచి మూసీలోకి వరద నీరు సాఫీగా వెళ్లేలా నాలాను విస్తరించాలని చెప్పారు. భారీ వర్షాల సమయంలో నీరు నిలిచిపోకుండా, వరద ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా డ్రైనేజీ వ్యవస్థను రూపొందించాలని సూచించారు.

**వాటర్ స్పోర్ట్స్‌కు ప్రత్యేక ఏర్పాట్లు**

మీరాలం ట్యాంక్‌ను కేవలం సందర్శనా ప్రాంతంగా కాకుండా వినోద, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని రేవంత్‌రెడ్డి సూచించారు. పర్యాటకులు వాటర్ స్పోర్ట్స్ నిర్వహించుకునేలా తగిన డిజైన్, సదుపాయాలను ఏర్పాటు చేయాలని చెప్పారు.

చెరువు మధ్యలో ఉన్న ఐలాండ్‌లను కూడా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. పర్యాటకులు ఎక్కువ సమయం గడిపేలా ఆహ్లాదకరమైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.

**విమానాశ్రయానికి సమీపంలో ఉండటంతో..**

మీరాలం ట్యాంక్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్నందున దాని ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. విమానాశ్రయం నుంచి నగరంలోకి వచ్చే పర్యాటకులను ఆకర్షించేలా మీరాలం ట్యాంక్, పరిసర ప్రాంతాలను తీర్చిదిద్దాలని చెప్పారు.

మీరాలం ట్యాంక్ అభివృద్ధి పూర్తయిన తర్వాత నగర ప్రజలతో పాటు దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆకస్మిక పర్యటన సందర్భంగా మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఓయూకు ఇచ్చిన హామీ ఏమైంది?

**మొదటిపేజీ తరువాయి**

అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదే అయితే మళ్లీ కమిటీ ఎందుకు ఏర్పాటు చేసిందని ప్రశ్నించారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.15 వేల కోట్లకు చేరాయని రామచందర్‌రావు ఆరోపించారు. యంగ్ ఇండియా స్కూళ్ల గురించి గొప్పగా చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిపై సరైన శ్రద్ధ చూపడం లేదన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలను రద్దు చేసి వాటి భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

తెలంగాణలో విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని ఆయన అన్నారు. ఇది అంతం కాదని.. ఆరంభం మాత్రమేనని వ్యాఖ్యానించారు. విద్యార్థులను రాజకీయంగా ఉపయోగించుకునే విధానాన్ని బీజేపీ వ్యతిరేకిస్తుందని చెప్పారు. విద్యార్థుల ఉద్యమంలోకి తాము వెళ్లబోమని, అయితే నైతికంగా మద్దతు ఇస్తామని రామచందర్‌రావు స్పష్టం చేశారు.



## టిబెట్ వరదల్లో ఈశా యాత్రికులు గల్లంతు

**మొదటిపేజీ తరువాయి**

సమాచారం. కైలాశ్ యాత్ర అనంతరం నేపాల్ మీదుగా తిరుగు ప్రయాణంలో ఉన్న ఈశా యాత్రికుల బృందం గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్ వద్ద ఉన్న సమయంలో వరద ముంచెత్తినట్లు తెలుస్తోంది.

యాత్రికుల ఆచూకీపై ఇప్పటివరకు అధికారిక సమాచారం అందలేదని ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్ తెలిపారు. ఈ ఘటనపై మాట్లాడుతున్న సమయంలో ఆయన తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సాధారణంగా చిరునవ్వుతో కనిపించే సద్గురు.. యాత్రికుల పరిస్థితిని తలచుకుని కన్నీటిపర్యంతమయ్యారు.

**నిమిషాల వ్యవధిలోనే బీభత్సం**

ఈశా యాత్రికుల బృందం గ్యిరాంగ్ ఇమిగ్రేషన్ సెంటర్‌కు చేరుకున్నట్లు గ్రూప్ లీడర్ ప్రవీణ్ తనకు ఉదయం 9.05 గంటలకు సందేశం పంపారని సద్గురు తెలిపారు. ఆ తర్వాత కేవలం తొమ్మిది నిమిషాల్లోనే అంటే 9.14 గంటలకు ఆ భవన సముదాయాన్ని వరద ముంచెత్తిందని చెప్పారు.

ప్రవీణ్‌తో ఈశా ఫౌండేషన్‌కు రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని సద్గురు గుర్తుచేసుకున్నారు. ఆయన వద్ద ఉన్న నేపాల్ ఫోన్ నంబర్ ఆ రోజు మొత్తం యాక్టివ్‌గా లేదని తెలిపారు.

**ఫోన్ యాక్టివ్ కాకపోవడంపై ఆందోళన**

ప్రవీణ్ నేపాల్ వైపు దాటి వచ్చి ఉంటే అక్కడి ఫోన్ నంబర్ యాక్టివ్ అయ్యేదని సద్గురు అన్నారు. అయితే అలా జరగలేదని, దీంతో యాత్రికుల బృందం మొత్తం ఇమిగ్రేషన్ సెంటర్‌లోనే ఉండి ఉండొచ్చన్న ఆందోళన వ్యక్తం చేశారు. గల్లంతైన యాత్రికుల కోసం తాను మరికొందరితో కలిసి టిబెట్‌కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం భారత్, చైనా ప్రభుత్వాల అనుమతులు తీసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.

**వరదకు కారణం ఇదేనా?**

టిబెట్‌లో మంచుచరియలు విరిగిపడటంతో అక్కడి నదిలో ఒక్కసారిగా భారీగా నీరు చేరి వరద పోటెత్తినట్లు సమాచారం. ఆ వరద దిగువ ప్రాంతాల్లోని నేపాల్‌లోనూ తీవ్ర ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో భారీగా ప్రాణ నష్టం, గల్లంతైన వారి సంఖ్యపై వివిధ వివరాలు వెలువడుతున్నాయి. అయితే మృతులు, గల్లంతైన వారి తుది సంఖ్యపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. అలాగే గల్లంతైన భారతీయుల సంఖ్యపైనా అధికారులు అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

యాత్రికుల ఆచూకీ కోసం భారత, నేపాల్, చైనా అధికారులతో సంప్రదింపులు కొనసాగుతున్న నేపథ్యంలో వారి పరిస్థితిపై స్పష్టత కోసం కుటుంబ సభ్యులు, ఈశా ఫౌండేషన్ సభ్యులు ఎదురుచూస్తున్నారు.

# హరీశ్‌రావు అరెస్ట్..

**మొదటిపేజీ తరువాయి**

చోటుచేసుకుంది.

ఈ ధర్నాలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. హరీశ్‌రావును పోలీసులు అక్కడి నుంచి తరలించడంతో పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు.

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ సోదాలు

**మొదటిపేజీ తరువాయి**

సాయి మనోహర్, వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. సూర్యాపేట, తాండూరు సహా మొత్తం 12 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టినట్లు తెలిసింది.

బోడుప్పల్ ఈస్ట్ హనుమాన్‌నగర్‌లోని జయరాజు నివాసంలో అధికారులు ఆస్తులకు సంబంధించిన పత్రాలను పరిశీలిస్తున్నారు. బ్యాంకు ఖాతాలు, లావాదేవీలు, ఇతర ఆర్థిక వివరాలను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటివరకు జరిగిన సోదాల్లో రెండు అంతస్తుల భవనం, రెండు కార్లు, రూ.1.50 లక్షల నగదు, రెండు ద్విచక్రవాహనాలు గుర్తించినట్లు తెలిసింది. జనగామ జిల్లాలో ఐదు ఎకరాల వ్యవసాయ భూమి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పోస్టల్ డిపాజిట్లు కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. అయితే సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. తనిఖీలు పూర్తయిన తర్వాత గుర్తించిన ఆస్తుల విలువ, స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఇతర వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

## కేసీఆర్‌కు వెన్నుపోటు కుట్ర

**మొదటిపేజీ తరువాయి**

ఆధారాలు కూడా ఉన్నాయన్నారు.

**ఆర్ఎస్ఎస్ ప్రముఖుడితో మంతనాలు:**

రాజ్ పుష్ప ఓపెన్ స్కై విల్లాస్‌లో ఒక ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు వచ్చినప్పుడల్లా ఆయనకు పసుపు, మిరియాలు కలిపిన పాలు వెళ్తుంటాయని ఆ రోజు హరీశ్ రావు పూర్తిగా తన కార్యక్రమాలను రద్దు చేసుకొని ఆయనతో మీటింగ్ పెడతారని కవిత ఆరోపించారు. తాను ఇప్పుడు బీఆర్ఎస్‌లో లేనని ఆ పార్టీ ఎలా పోయినా నాకు సంబంధం లేదు. కానీ తిన్నింటి వాసాలు లెక్కపెట్టే గుంటనక్క గురించి తెలియాలని ఈ విషయాలన్నీ చెబుతున్నానన్నారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రితో కచ్చితంగా హరీశ్ రావుకు లాలూచీ ఉందన్నారు. అందువల్లే తెలంగాణ ప్రయోజనాలను ముఖ్యమంత్రి తాకట్టు పెడుతున్నప్పటికీ బీఆర్ఎస్ మాట్లాడటం లేదని విమర్శించారు. కొద్ది రోజుల క్రితమే లండన్‌లో సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మీటింగ్ జరిగిందన్నారు. నిజంగా లండన్‌లో ఈ ఇద్దరి మధ్య లాలూచీ లేకపోతే హరీశ్ రావుపై క్విడ్ ప్రో కో కేసు నమోదు చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఇక ఆంధ్రావాళ్లతో కేటీఆర్‌కు వ్యాపార సంబంధాలు, దోస్తులు ఉండటంతో ఆయన మాట్లాడటం లేదని కవిత ఆరోపించారు.

**మంత్రిగా ఉంటూ ఆంధ్రావాళ్లతో వ్యాపారం:**

ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరీశ్ రావు కార్పొరేట్ సంస్థలతో పాల వ్యాపారం చేశారని ఒక్క నారాయణ, చైతన్య కాలేజ్ లకే నెలకు 5 కోట్ల చొప్పున 8 ఏళ్లుగా 960 కోట్ల వ్యాపారం చేశారని ఆరోపించారు. ఇంకా కార్పొరేట్ హాస్పిటల్స్ కిమ్, కామినేని, యశోద వంటి హాస్పిటల్స్ తోనూ పాల వ్యాపారం చేశారన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా ఉంటూ ఇలా ఆంధ్రావాళ్లతో పాల వ్యాపారం చేయటం క్విడ్ ప్రో కో కాదా? అని ప్రశ్నించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ వ్యవస్థీకృత అవినీతికి పాల్పడిందని, పాల వ్యాపారం ఒకరికి, రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒకరికి, ఇసుక వ్యాపారం ఒకరికి అన్నట్లు పంచుకొని దోచుకున్నారని ఆరోపించారు.

**ఆంధ్రా హీరో భార్యకు యాదాద్రి బోర్డు మెంబరా?**

రేవంత్ రెడ్డి అంటే అనుముల రేవంత్ రెడ్డి కాదు ఆంధ్రా రేవంత్ రెడ్డి అని విమర్శించారు. బ్రహ్మణ పరిషత్‌లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు ఆంధ్రా వాళ్లకు ఇచ్చారు. అంటే తెలంగాణలో బ్రహ్మణ మేధావులు లేరా? పొలిటికల్ పదవులు కచ్చితంగా తెలంగాణ వాళ్లకే ఇవ్వాలన్నారు. ఇప్పుడున్న బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్ బసవరాజు శ్రీనివాసరావు పచ్చి తెలంగాణ వ్యతిరేకి అని తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ వాదులపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని గుర్తుచేశారు. పేద బ్రాహ్మణులకు మేలు చేయాల్సిన తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఆంధ్రా రౌడీలకు అడ్డాగా మారిందని దళిత మహిళలను, తెలంగాణ వాళ్లను బసవరాజు శ్రీనివాసరావు ఇష్టమొచ్చినట్లు తిట్టాడని ఆరోపించారు. వెంటనే ఆంధ్రా వాళ్లకు ఇచ్చిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులను తొలగించి తెలంగాణ వాళ్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భక్తుల పైసలతో కట్టిన యాదాద్రి గుడిలో మెంబర్‌గా ఆంధ్రా హీరో భార్యకు అవకాశం కల్పించారని తిరుపతి బోర్డులో మనవాళ్లకు అవకాశం కల్పించటమంటే అక్కడ మనవాళ్ల పైసలు కూడా ఉంటాయన్నారు. నిజంగా ముఖ్యమంత్రికి తెలంగాణ సోయి ఉంటే బ్రహ్మణ పరిషత్‌లో యాదాద్రి గుడి బోర్డులో ఉన్న ఆంధ్రావాళ్లను తొలగించాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి...

మెదక్ ఆగస్టు 27 (ప్రజా స్వరం)



రాఖీ పండుగ సందర్భంగా దుకాణం ఏర్పాటు చేసిన ఓ యువకుడు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన ఘటన మెదక్ పట్టణంలో వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణం జెఎన్ రోడ్డు లోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో రాఖీ దుకాణం ఏర్పాటు చేశారు. బుధవారం విద్యుత్ స్తంభం నుంచి సర్వీస్ వైర్ కిందకు పడటంతో షార్ట్ సర్క్యూట్ జరిగి దుకాణం వద్ద ఉన్న పట్టణానికి చెందిన సుభాష్ నగర్ కాలనీ కి కొత్తల నరేష్ (19) విద్యుత్ షాక్ కు గురయ్యాడు. వెంటనే అతడిని మెదక్ లోని ఓ ప్రవేట్ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.



# నో మ్యాపింగ్, లాజికల్ డిస్క్రెపెన్సీలను సరిచేసుకోవాలి.

- **మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్...**

మెదక్ ఆగస్టు 27 (ప్రజా స్వరం)

ఓటరు జాబితాలోని వివరాల పరిశీలన, సవరణల అంశాలపై మెదక్ పట్టణం లోని నవాబ్ పేట్ లో 14, 15 వార్డుల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ దొంతి లక్ష్మీ పాల్గొన్నారు. మ్యాపింగ్ 2002 లేని ఓటర్ వివరాలు డాక్యుమెంట్ సమర్పించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ సమక్షం లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అర్హులైన కొత్త ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఫారం-6 సమర్పించాలని వారు సూచించారు. అలాగే ఓటరు జాబితాలో పేరు, వయస్సు, చిరునామా, ఫోటో, బంధుత్వం తదితర వివరాల్లో సవరణలు అవసరమైతే ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు, బిఎల్ఓ లు, బిఎల్ఏ లు, సంబంధిత అధికారులు ఓటరు జాబితాను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచేసుకుని నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీపీవో స్వామి, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్, బిఎల్ ఓ లు జబిన ఫాతిమా, బుచ్చమ్మ, నీలిమ పాల్గొన్నారు.





# గొప్ప మనసు చాటుకున్న రాజబొల్లారం గ్రామ ప్రజలు

ప్రజాస్వరం(మేడ్చల్):

ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రాజబొల్లారం గ్రామానికి చెందిన గుమ్మడిదల పద్మ రెండో కుమార్తె లత (21) అనారోగ్యంతో మృతి చెందింది. లత మృతిచెందిన విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు, పలువురు గ్రామస్థులు స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా తమ వంతుగా 84000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా నిలిచారు. కష్ట సమయంలో మానవత్వంతో ముందుకొచ్చి ఆర్థిక సహాయం








# ఫీజు రీయింబర్స్మెంట్ 1500 కోట్లు విడుదల చేయాలి....

- **రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేవైఎం నాయకులు....**

మెదక్ ఆగస్టు 27 (ప్రజా స్వరం)

ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేవైఎం నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఫీజు రీఎంబర్స్మెంట్లు పెండింగ్లో ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారన్నారు. యాజమాన్యాల సర్టిఫికెట్లను తీసుకోలేని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెండింగ్లో ఉన్న 1500 కోట్ల రూపాయలు వెంటనే వీడియోలు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారి డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, రాజు యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు బాబ్లు, బిజెపి బీజేవైఎం నాయకులు సన్నీ, సాయి, సాయి బాబా, ప్రవీణ్, నర్సింగ్, నవీన్, సాయి జగదీష్ సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు











# 44వ జాతీయ రహదారిపై రైతుల ధర్నా

ప్రజాస్వరం, వెల్దుర్తి

అవసరమైన సమయంలో పంటకు యూరియా అందకపోవడంతో నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని మెదక్ జిల్లా మాసాయిపేట 44వ జాతీయ రహదారిపై రైతులు రాస్తా రోకో నిర్వహించారు దీంతో ఐదు కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది అనంతరం రైతులు మాట్లాడుతూ కొత్త యాప్ ద్వారా క్షణాలలోని యూరియా బుక్ కావడంతో తమకు అందడం లేదని వాపోయారు యాప్ విధానాన్ని తొలగించి గతంలో మాదిరిగా దుకాణం ద్వారా యూరియా వీక్రయించాలని డిమాండ్ చేశారు మాసాయిపేటలో సహకార సంఘానికి 550 బస్తాల యూరియా త్వరగా ఇతర మండలాల నుంచి అప్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇవ్వడం జరుగుతుందని మండిపడ్డారు దీంతో రైతుల వద్దకు చేరుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి రైతులను సముదాయించి రాస్తారోకోను విరమింప చేశారు





# తెలంగాణ రక్షణ సేనలో భారీగా చేరికలు

(ప్రజాస్వరం)మేడ్చల్:

మేడ్చల్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి గుర్రం వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో పార్టీ అధినేత్రి కవిత వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండమీది నవీన్ కుమార్ ముదిరాజ్, తుడుం ప్రేమ సాగర్, కోటగిరి నాగరాజ్, రవికుమార్, కుమార్, నర్సింగ్, చాంద్ పాషా, భుజంగారావు, గిరిబాబు, అశోక్, అంకిత, నాగరాజు, శంకర్, ప్రభుదేవ్ తదితరులు భారీ సంఖ్యలో తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఈ చేరికలతో మేడ్చల్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనకు మరింత బలం చేకూరిందని నాయకులు తెలిపారు.








## న్యూజిలాండ్‌లో టీమిండియా పర్యటనకు భారీ క్రేజ్.. 48 గంటల్లోనే 26 వేల టికెట్ల అమ్మకం

- **48 గంటల్లో 26 వేల టికెట్లు అమ్ముడు**
- **భారత్ 12 మ్యాచ్‌ల పర్యటనకు భారీ డిమాండ్**
- **ఈడెన్ పార్క్ మ్యాచ్‌లకు అత్యధిక క్రేజ్**
- **హాగ్లీ ఓవల్ మ్యాచ్‌ల టికెట్లకు జోరుగా స్పందన**
- **సెప్టెంబర్ 7 నుంచి సాధారణ విక్రయాలు**

**ప్రజాస్వరం :**

టీమిండియా న్యూజిలాండ్ పర్యటనకు ఇప్పటినుంచే భారీ క్రేజ్ కనిపిస్తోంది. న్యూజిలాండ్ క్రికెట్ అంతర్జాతీయ సీజన్ టికెట్ విక్రయాలు రికార్డు స్థాయిలో ప్రారంభమయ్యాయి. క్రికెట్ నేషన్ సభ్యుల ప్రీసేల్ మొదలైన 48 గంటల్లోనే 26 వేల టికెట్లు అమ్ముడయ్యాయి.

భారత్ అక్టోబర్‌లో న్యూజిలాండ్‌లో పర్యటించనుంది. 12 మ్యాచ్‌ల సుదీర్ఘ మల్టీఫార్మాట్ సిరీస్‌లో భాగంగా టీ20లు, వన్డేలు, టెస్టులు జరగనున్నాయి. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్‌లో జరిగే పరిమిత ఓవర్ల మ్యాచ్‌లకు టికెట్లకు భారీ డిమాండ్ ఏర్పడింది.

క్రైస్ట్‌చర్చ్‌లోని 9 వేల సీట్ల హాగ్లీ ఓవల్‌కు కూడా టికెట్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అక్టోబర్ 22, 24 తేదీల్లో జరిగే తొలి రెండు టీ20లకు ఈ స్టేడియం పూర్తిగా నిండిపోయే అవకాశం ఉంది. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు జరిగే రెండో టెస్టుకు కూడా భారీ స్పందన వస్తోంది.

వెల్లింగ్టన్‌లోనూ టికెట్లకు డిమాండ్ పెరిగింది. హెచ్ఎన్ఆర్‌వై స్టేడియంలో మూడో టీ20, రెండో వన్డే జరగనున్నాయి. తొలి టెస్టు నవంబర్ 19న బేసిన్ రిజర్వ్‌లో ప్రారంభమవుతుంది.

భారత పర్యటనపై అభిమానుల్లో ఉన్న ఉత్సాహమే రికార్డు విక్రయాలకు కారణమని న్యూజిలాండ్ క్రికెట్ చీఫ్ మార్కెటింగ్ అండ్ కమర్షియల్ ఆఫీసర్ గ్లెన్ క్రిట్చ్‌లీ తెలిపారు. గత సీజన్‌లో ఉన్న ధరలనే కొనసాగించామని చెప్పారు. క్రికెట్ నేషన్ కోడ్‌తో ఒక్కో టికెట్ ధర 30 న్యూజిలాండ్ డాలర్లలోపే ఉంటుందని వెల్లడించారు.

సెప్టెంబర్ 7 నుంచి సాధారణ టికెట్ విక్రయాలు ప్రారంభమవుతాయి. క్రికెట్ నేషన్‌లో సభ్యత్వం తీసుకున్న అభిమానులు ముందస్తు విక్రయాల్లో పాల్గొనవచ్చు. వారికి టికెట్లపై 15 శాతం రాయితీ లభిస్తుంది. పలు మ్యాచ్‌లకు హాజరయ్యేవారి కోసం 'ది ఫోర్', 'ది సిక్స్' గ్రూప్ టికెట్ ప్యాకేజీలను కూడా అందుబాటులో ఉంచారు.

## ఇలా అయితే 'మళ్లీ అదే తప్పు చేస్తారు'.. జైస్వాల్‌ ఫెర్నాండో వివాదంపై మంజ్రేకర్ ఫైర్

- **జైస్వాల్-ఫెర్నాండో వివాదంపై మంజ్రేకర్ విమర్శలు**
- **తేలికైన చర్యలు ఆటగాళ్లను ప్రోత్సహిస్తాయని వ్యాఖ్య**
- **ఇద్దరికీ 25 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా**
- **ఇద్దరికీ చెరో డీమెరిట్ పాయింట్**
- **వైభవ్ ఘటనను కూడా ప్రస్తావించిన మంజ్రేకర్**

**ప్రజాస్వరం :**

భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, శ్రీలంక పేసర్ అసిత ఫెర్నాండో మధ్య జరిగిన వివాదంపై మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ స్పందించారు. ఆటగాళ్ల తప్పిదాలపై తేలికగా వ్యవహరిస్తే.. వారు మళ్లీ అదే ప్రవర్తనకు పాల్పడే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి ఘటనలు ఆటకు, ముఖ్యంగా ఆటగాళ్ల భవిష్యత్తుకు మంచిది కాదని పేర్కొన్నారు.

కొలంబోలో జరిగిన రెండో టెస్టులో జైస్వాల్ ఔటైన తర్వాత ఫెర్నాండోతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో జైస్వాల్ హెల్మెట్ ఫెర్నాండో నుదుటికి తగిలింది. ఘటనపై అంతర్జాతీయ క్రికెట్ మండలి ఇద్దరు ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. ఒక్కొక్కరికి ఒక డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది.

ఈ వ్యవహారంపై మంజ్రేకర్ సోషల్ మీడియాలో స్పందించారు. వైభవ్ సూర్యవంశీ ఘటనను కూడా ప్రస్తావిస్తూ ఐసీసీ, బీసీసీఐను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఆటగాళ్లను ఇలాంటి ప్రవర్తన నుంచి తప్పించుకుంటూ పోతే.. అదే పని మళ్లీ చేసేలా ప్రోత్సహించినట్టవుతుందని అన్నారు.

ఇటీవల శ్రీలంక 'ఏ'తో మ్యాచ్ సందర్భంగా 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కూడా వివాదంలో చిక్కుకున్నాడు. శ్రీలంక 'ఏ' ఆటగాడు విషెన్ హలంబగేతో అతడు భౌతిక ఘర్షణకు దిగాడు. అప్పట్లో మంజ్రేకర్ ఈ ఘటనను తీవ్రంగా తప్పుబట్టారు. తాను ఇండియా 'ఏ' మేనేజ్‌మెంట్‌లో ఉంటే తదుపరి మ్యాచ్‌కు వైభవ్‌ను తప్పించేవాడినని చెప్పారు. జైస్వాల్ కూడా తనపై వచ్చిన విమర్శలకు స్పందించాడు. వ్యాఖ్యాత హర్ష భోగ్లే ఈ ఘటనపై ఇన్‌స్టాగ్రామ్‌లో మాట్లాడిన తర్వాత జైస్వాల్ స్పందిస్తూ.. అసలు ఏం జరిగిందో తెలియకుండా తీర్పు ఇవ్వొద్దని కోరాడు. ఎవరైనా హద్దు దాటితే భారత్ పోరాడుతుందని, తగిన సమాధానం ఇస్తుందని వ్యాఖ్యానించాడు.



# యాప్‌లో ఎరువులు బుక్ చేసుకోవాలి...

- **రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది..**
- **ఏడిఏ అమీనా బి....**

**మెదక్, ఆగస్టు 27 (ప్రజా స్వరం)**



మెదక్ డివిజన్ పరిధిలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ మెదక్ డివిజన్ సహాయ సంచాలకులు అమీనా బి తెలిపారు. గురువారం మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో రైతులకు ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ అమీనా బి మాట్లాడుతూ మెదక్, పాపన్నపేట, హవేలీ ఘనపూర్, శంకరంపేట (ఆర్) మండలాల్లో రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన కు గురికావాల్సిన అవసరం లేదని, అవసరమైన ఎరువులను యాప్ ద్వారా ముందస్తుగా బుక్ చేసుకుని వ్యవసాయ శాఖ సూచనలు, నిబంధనల మేరకు పొందాలని సూచించారు. ఎరువుల బుకింగ్ లో పారదర్శకతను పెంచడంతో పాటు రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా యాప్ ఉపయోగపడుతుందని వివరించారు. రైతులందరూ యాప్ ను సద్వినియోగం చేసుకుని ముందస్తుగా ఎరువులు బుక్ చేసుకోవాలని, లభ్యతపై అనవసర ఆందోళన చెందవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, గ్రామ సర్పంచ్ రవితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల మహాధర్నా....

- **పీఆర్సీ, 6 డీఏలు విడుదల చేయాలి.. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి....**
- **జేఏసీ చైర్మన్ దొంత నరేందర్**

**మెదక్ ఆగస్టు 27 (ప్రజా స్వరం)**




ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో గురువారం మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రెండో పీఆర్సీ కమిటీ నివేదిక ఆధారంగా తక్షణమే తగిన ఫిట్‌మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ అమలులో జరుగుతున్న జాప్యంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 6 విడతల డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బకాయిలను సత్వరమే చెల్లించాలని కోరారు. ఉద్యోగులు తమ వేతనాల నుంచి దాచుకున్న సొంత డబ్బులు సైతం బకాయిల రూపంలో రావాల్సి ఉండగా ప్రభుత్వం జాప్యం చేయడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగుల కోసం నగదు రహిత ఆరోగ్య కార్డులు సక్రమంగా అమలయ్యేలా ఆసుపత్రులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఆరోగ్య కార్డులు చెల్లుబాటు కాక ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో-25ను సవరించాలని, జీవో-190ను అమలు చేయాలని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ధర్నాలో ఉద్యోగులు "ఆవాజ్ దో.. హమ్ ఏక్ హై", "వి వాంట్ పీఆర్సీ", "సీపీఎస్ అంతం.. జేఏసీ పంతం" అంటూ నినాదాలు చేశారు. అనంతరం జేఏసీ ప్రతినిధులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో యూనిస్ కు అందజేశారు. అలాగే సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం, సెప్టెంబర్ 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని దొంత నరేందర్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాలో టీఎన్జీవో, టీజీవో, పీఆర్టీయూ-టీఎస్, ఎస్టీయూ, యూటీఎఫ్, టీఆర్టీఎఫ్, టీపీటీఎఫ్, టీటీయూ, క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్, పెన్షనర్స్ అసోసియేషన్ తదితర సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామ కంఠం పరిధిలో ఇంటి నిర్మాణ అనుమతులను పరిశీలిస్తున్నాం: ఎం ఎం సి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

**జవహర్ నగర్, ఆగస్టు 27,(ప్రజాస్వరం)**



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్, చంద్రపురి కాలనీ డివిజన్లో పరిధిలో ఇంటి పట్టాలు ,58,59 దరఖాస్తు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి నిర్మాణాల అనుమతులు మంజూరు నూతన ఇంటి నెంబర్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఉదయం జవహర్ నగర్ డివిజన్లో పర్యటించారు స్థానిక నాయకులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు వెంటనే వాటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్ గుప్తా, నాయకులు శంకర్ గౌడ్, సదానంద్ కీసర సర్కిల్ కమిషనర్ రామలింగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036, EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999